క్లుప్తంగా

ఓటమి భయంతోనే దాడులు



ఉండి సెంటర్‌లో మాట్లాడుతున్న పీవీఎల్ నర్సింహరాజు

ఉండి: ప్రతిపక్ష కూటమి ఓటమి ఖాయమైంది కనుకనే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిపై దాడులకు తెగబడుతున్నారని దీనివల్ల ప్రజాభిమానం ముఖ్యమంత్రిపై రెట్టింపైందని ఉండి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పీవీఎల్ నర్సింహరాజు అన్నారు.మంగళవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మేమంతా సిద్ధం బస్సుయాత్ర కార్యక్రమంలో భాగంగా పీవీఎల్ ఉండి సెంటర్‌లో ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీతి,నిజాయితీలతో కూడిన సంక్షేమ పాలన అందిస్తున్న జగన్‌మోహన్‌రెడ్డికి రాష్ట్ర నలుమూలల నుండి వస్తున్న ఆదరాభిమానాలు, బస్సుయాత్రకు దారిపొడవునా ప్రజల ఆత్మీయ స్వాగతాలను తట్టుకోలేని కూటమి నాయకులు జగన్‌మోహన్‌రెడ్డిపై దాడికి తెగబడ్డారని, దాడి ఘటనపై యావత్ రాష్ట్ర ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారని అన్నారు.ఈ ఎన్నికల్లో కూటమి ఓటమికి వారి దుశ్చర్య ద్వారానే సంకేతాలు వెలువడ్డాయని అన్నారు. ఉండి టీడీపీ కంచుకోట అని ప్రచారం చేసుకుంటున్న వారు ఉండిలో వైఎస్సార్ సీపీకి లభిస్తున్న ఆదరణ చూడాలని అన్నారు. ఈ ఎన్నికల్లో కంచుకోటలు బద్దలు కాబోతున్నాయని, దానిలో ముందుగా బద్దలైయ్యేది ఉండి అని అన్నారు. రాజకీయాలకు అతీతంగా న్యాయంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అందించారని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర క్షత్రీయ కార్పొరేషన్ చైర్మన్ పాతపాటి శ్రీనివాస రాజు(వాసు),గాదిరాజు సుబ్బరాజు,పాతపాటి వర్మ,జడ్పీటీసీ రణస్తుల కనకదుర్గమహంకాళి,ఎంపీపీ ఇందుకూరి శ్రీహరినారాయణరాజు, కార్పొరేషన్ డైరెక్టర్‌లు గులిపల్లి అచ్చారావు,కొరపాటి అనిత,గొట్టుముక్కల కళ్యాణ్‌వర్మ, నాయకులు యేడిద వెంకటేశ్వరరావు,రణస్తుల మహంకాళి,గలావిల్లి ధనుంజయ,కమతం బెనర్జీ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలి

భీమవరం అర్బన్: ప్రతి ఒక్కరూ సమాజానికి తన సంపాదించిన దాంట్లో కొంతభాగాన్ని సమాజ సేవకు కేటాయించి అభివృద్ధికి పాటు పడాలని బీవీ రాజు, శ్రీ విష్ణు విద్యాసంస్థల చైర్మన్ కేవీ విష్ణురాజు అన్నారు. మండలంలోని వెంప గ్రామంలో ఎడాప్ట్ ఎ విలేజ్ గ్లోబల్ ఫౌండేషన్ ఐఎన్‌సీ అమెరికా ఆధ్వర్యంలో నిర్మించిన అత్యాధునిక టెక్నాలజీతో మినరల్ వాటర్ ప్లాంట్‌ను మంగళవారం బీవీ రాజు, శ్రీవిష్ణు విద్యా సంస్థల చైర్మన్ కేవీ విష్ణురాజు ప్రారంభించారు. కార్యక్రమంలో నడుంపల్లి వెంకటరామరాజు, సర్పంచ్ ఇంజేటి రాజ్యలక్ష్మి, ఎంపీటీసీ సభ్యురాలు చిలకపాటి కుమారి, గొట్టుముక్కల భీమరాజు, అల్లూరి కృష్ణంరాజు, కలిదిండి రామచంద్రరాజు పాల్గొన్నారు.

బధిర పాఠశాలకు ఎల్ఈడీ టీవీ బహూకరణ



భీమవరంలోని శ్రీవెంకటేశ్వర బధిర పాఠశాలకు టీవీ బహూకరిస్తున్న దృశ్యం

భీమవరం: పట్టణంలోని ఉద్దరాజు ఆనందరాజు ఫౌండేషన్ సేవాకార్యక్రమాలు అద్వితీయమని డీఎన్నార్ కళాశాల ఉపాధ్యక్షుడు గోకరాజు పాండురంగరాజు అన్నారు. స్థానిక శ్రీవెంకటేశ్వర బధిర (మూగ చెముడు) పాఠశాలకు మంగళవారం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎల్ఈడీ టీవీ అందించారు. కార్యక్రమంలో పాల్గొన్న పాండురంగరాజు మాట్లాడుతూ ఫౌండేషన్ చైర్మన్ ఉద్దరాజు కాశీ విశ్వనాథరాజు పేదలకు, వివిధ వర్గాల ప్రజలకు ఉపయోగపడే సేవాకార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు.కార్యక్రమంలో పద్మనాభరాజు, చెరుకువాడ రంగసాయి, కె.విజయ, హరిప్రియ, ఎస్.గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన



అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

ఆకివీడు: గ్యాస్ స్టౌవ్ ప్రమాదాలపై అప్రమత్తత అవసరమని, ప్రమాదం సంభవించినప్పుడు భయపడిపోయి పారిపోయేకంటే ప్రమాదాన్ని నివారించే పద్ధతులను ఆలోచించాలని అగ్నిమాపక అధికారి వై.నాగేశ్వరరావు చెప్పారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా మంగళవారం స్థానికంగా ఒక అపార్టుమెంట్ వద్ద గ్యాస్ స్టౌవ్‌నుండి వచ్చే మంటల్ని అదుపుచేసే పద్ధతులను మహిళలకు వివరించారు.

భీమవరంలో జన జాతర

- మేమంతా సిద్ధం రోడ్డు షో, సభతో భీమవరం జనసంద్రం
- నియోజకవర్గంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అపూర్వ స్వాగతం
- వైఎస్సార్ సీపీ శ్రేణుల్లో నూతనోత్సాహం



భీమవరంలో బహిరంగ సభ వద్ద ప్రజలకు అభివాదం చేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

భీమవరం/నరసాపురం: భీమవరంలో మంగళవారం నిర్వహించిన మేమంతా సిద్ద సభతో పట్టమంతా జనంతో కిక్కిరిసిపోయింది. దారిపొడవునా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలు ఘనస్వాగతం పలికారు. పట్టణ ప్రజలకు ఇబ్బంది లేకుండా మెంటేవారితోట వద్ద బైపాస్ రోడ్డులోని గ్రంధి వెంకటేశ్వరరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు దగ్గరలోని ఖాళీ స్థలంలో సభావేదిక ఏర్పాటుచేసినా జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో వాహనాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తరలిరావడంతో ఎటుచూసినా జనంతో నిండిపోయింది. ప్రధానంగా యువకులు మోటారుసైకిల్స్‌పై పెద్ద పెద్ద వైఎస్సార్‌సీపీ జెండాలు పట్టుకుని తలకు తలపాగగా జండాలు కట్టుకుని ఎంతో ఉత్సహంగా పాల్గొన్నారు. బైపాస్‌రోడ్డుని సభావేదిక వద్దకు తాడేపల్లిగూడెం, ఉండి, పాలకొల్లు రోడ్ల నుంచి ఆర్టీసి బస్‌లు, ఆటోలు, కార్లు రావడంతో ఆయా రోడ్లుపై ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. సభావేదిక వద్ద ప్రజలకు ఇబ్బంది లేకుండా ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేయడమేగాక కూర్చోడానికి కుర్చీలు సైతం వేశారు. ఎండ దెబ్బకు గురికాకుండా మజ్జిగ ప్యాకెట్లు, వాటర్ ప్యాకెట్లు నిత్యం సరఫరా చేసే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో వృద్ధులు, మహిళలు సైతం ఇబ్బంది పడకుండా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రసంగం పూర్తయ్యే వరకు వేచి ఉన్నారు. సభావేదిక వద్ద జనం కిక్కిరిసిపోవడంతో అనేకమంది వేదికకు దూరంగా నిలబడి జగనన్న మాటలను శ్రద్ధ విన్నారు. దూరప్రాంతాల నుంచి వచ్చిన వారికి ఎటువంటి ఇబ్బంది లేకుండా ఆయా ప్రాంతాల నాయకులు ప్రత్యేక ఏర్పాట్లు చేయడంతో సభ ఎంతో ప్రశాంతంగా సాగింది. వేదిక వద్ద క్యూలైన్స్‌లో ఉన్నవారందరికీ కనిపించే విధంగా జగన్ రెండు పర్యాయాలు జనం వద్దకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ర్యాంపు ద్వారా రావడంతో జగనన్నను దగ్గర నుంచి చూశామనే సంతృప్తి వ్యక్తమైంది.

లోకల్ హీరో అంటూ శ్రీనివాస్‌కు కితాబు

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సభలో మాట్లాడుతూ లోకల్ హీరో శ్రీనన్న, మంచివాడంటూ చెప్పడంతో ప్రజల నుంచి మంచి స్పందన వ్యక్తమైంది. ఇప్పటికే భీమవరం నియోజకవర్గానికి ఎంతో మంచి చేశాడు. వచ్చే ఎన్నికల్లో తిరిగి గెలిపిస్తే ఇంకా మంచి చేయిస్తానంటూ భరోసా ఇచ్చారు. నరసాపురం పార్లమెంట్ అభ్యర్థి గూడూరి ఉమాబాలను పరిచయం చేస్తూ అతి సామాన్యమైన వ్యక్తి, చెల్లెమ్మ ఉమాబాలను ఆశీర్వదించాలంటూ చెప్పగానే ప్రజల నుంచి పెద్ద ఎత్తున స్పందన వచ్చింది.

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

సిద్ధం బహిరంగ సభ వద్ద ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. సభాప్రాంగనానికి జనం మధ్యాహ్నం 1 గంటకే చేరుకోగా సభా వేదిక పక్కన ఏర్పాటుచేసిన ప్రత్యేక వేదికపై ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను ఆలోచింపజేశాయి. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలుచేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించడమే కాకుండా గతంలో చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడాన్ని పాటలు, నృత్యరూపంలో ప్రదర్శించి ఆకట్టుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేనురాజు, ఎమ్మెల్సీలు తలశిల రఘురాం, కవురు శ్రీనివాస్, వంక రవీంద్రనాథ్, గౌడ కార్పొరేషన్ చైర్మన్ గుబ్బల తమ్మయ్య, టీటీడీ బోర్డు సభ్యుడు మేకా శేషుబాబు, డీసీఎంఎస్ చైర్మన్ వేంద్ర వెంకటస్వామి, వైఎస్సార్ సీపీ క్రిస్టియన్ మైనార్టీసెల్ చైర్మన్ మేడిది జాన్సన్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఏఎస్ రాజు, గౌడకార్పొరేషన్ డైరెక్టర్ కామన నాగేశ్వరరావు, పట్టణ పార్టీ అధ్యక్షుడు తోట భోగయ్య, ఎంపీపీ పేరిచర్ల విజయనర్సింహరాజు, జెడ్పీటీసీ కాండ్రేగుల నర్సింహరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, మాజీ జెడ్పీటీసీ పోలిశెట్టి సత్యనారాయణ(దాసు) తదితరులు పాల్గొన్నారు.



అశేష జనవాహిని మధ్య బహిరంగ సభ వేదిక వద్దకు వస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



సీఎం జగన్‌మోహన్‌రెడ్డిను చూసి కేరింతలు కొడుతున్న ప్రజలు



ర్యాంప్ వద్దకు జగన్ రావడంతో ఫోన్స్‌లో ఫొటోలు తీసుకుంటున్న యువకులు

జన జైత్రయాత్ర

- ఉత్సాహంగా సీఎం జగన్ మేమంతా సిద్ధం బస్సు యాత్ర
- రోడ్లపై జగన్‌ను చూసేందుకు బారులు తీరిన ప్రజలు



పాములపర్రు గ్రామం వద్ద బస్సుపై జగన్‌ను చూసి ప్రజల ఉత్సాహం..



జగన్‌ను చూసేందుకు లారీ టాప్ ఎక్కిన కార్యకర్తలు

ఉండి/ఆకివీడు/పాలకోడేరు: ముఖ్యమంత్రి మేమంతా సిద్ధం బస్సుయాత్రకు ఉండిలో జననీరాజనం పలికారు. అడుగడుగునా జగనన్నా అంటూ అప్యాయంగా పలకరించే జనసందోహం మధ్య ముఖ్యమంత్రి బస్సు యాత్ర సాగింది. ఉండి నియోజకవర్గంలోకి మధ్యాహ్నం 1.31 గంటలకు సీఎం జగన్ మీరంతా సిద్ధం బస్సు యాత్ర చేరుకుంది. అప్పటికే ఆరేడు గ్రామంలో వేచియున్న నర్సాపురం పార్లమెంట్ అభ్యర్థి గూడూరి ఉమా బాల, ఉండి అసెంబ్లీ అభ్యర్థి పీవీఎల్ నర్సింహరాజు, టీటీడీ బోర్డు మాజీ సభ్యులు గోకరాజు రామరాజు, క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాతపాటి వెంకట శ్రీనివాసరాజు, ఉండి, భీమవరం అసెంబ్లీ పరిశీలకులు పిల్లంగోళ్ల శ్రీలక్ష్మి, మోటుపల్లి గంగాధరరావు, పలువురు నాయకులు, ప్రజా ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. బస్సు యాత్ర ఆరేడు గ్రామం నుండి పాందువ్వ రోడ్డు, కోలమూరు, పాములపర్రు, వెలివర్రు రోడ్డు, ఉండి సెంటర్, ఎన్నార్పీ అగ్రహారంలోని అంబేడ్కర్ సెంటర్, చర్చి సెంటర్‌ల వద్ద పెద్ద ఎత్తున జనం స్వాగతం పలికారు. అనంతరం భీమవరంలో జరిగిన బహిరంగ సభలో పాల్గొన్నారు. అనంతరం పాలకోడేరు మండలం గొల్లకోడేరు, గరగపర్రు, ఉండి మండలం యండగండి, ఉణుదుర్రు గ్రామాల మీదుగా గణపవరం మండలం పిప్పర చేరుకున్నారు. గొల్లకోడేరులో పూలతో ఘన స్వాగతం పలికారు. మేమంతా సిద్ధం బస్సు యాత్రకు ఉండి నియోజకవర్గం నుండి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అశేష ప్రజానికం విశేష స్పందనతో యాత్ర విజయవంతంగా ముగిసింది. నియోజకవర్గంలోని పార్టీ పెన్మెత్స గోపాలకృష్ణంరాజు, సాగిరాజు హరివర్మ, వేగేశ్న రవి రాజు, ఆకివీడు నగర పంచాయతీ చైర్‌పర్సన్ జామి హైమావతి శ్రీనివాస్, ఆకివీడు, కాళ్ల, ఉండి, పాలకోడేరు మండల పార్టీ అధ్యక్షులు అన్యెం కృష్ణ, గణేశ్న రాంబాబు, పీవీఆర్‌కే ఆంజనేయరాజు, కటిక శ్రీదేవి, జిల్లా ఆక్వా సలహాసభ్యులు పెన్మెత్స దుర్గా ప్రసాదరాజు, ఆకివీడు, ఉండి, కాళ్ల పాలకోడేరు జెడ్పీటీసీ సభ్యులు వేగేశ్న వెంకట్రాజు(యండగండి శ్రీను), రణస్థల కనకదుర్గ మహాంకాళి, పశ్చిగోళ్ల సోమేశ్వరరావు, పెద్దిశెట్టి లక్ష్మీతులసీ సుబ్రహ్మణ్యం, ఎంపీపీలు పెన్మెత్స శిరీషావిశ్వనాథరాజు, కఠారి జయలక్ష్మి కేశవరావు, ఇందుకూరి శ్రీహరినారాయణరాజు, భూపతిరాజు సత్యనారాయణరాజు(చంటిరాజు), ఏఎంసీ చైర్మన్లు ఎస్కే రసూల్ బీబీ హుస్సేన్, బొక్కా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఇటీవల ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న ఆకివీడుకు చెందిన మహ్మద్ రఫీ,ఏసీ మెకానిజం చేస్తుకుడి చేయి ప్రమాదంలో విరిగిపోయిన మాదివాడకు చెందిన మద్దా సంసోన్‌ను బస్సు యాత్రలో జగన్ పరామర్శించారు. పాలకోడేరు మండలంల శేరేగూడెం వంతెన దగ్గర ఇర్లపాటి సోనీ అనే 24 ఏళ్ల యువతి జగన్ కాన్వాయ్ కు అడ్డు పడింది.తనకు రెండు కిడ్నీ లు ఫెయిల్ అయ్యాయని తాను వైద్యం చేయించుకోవాలని చెప్పగా,5 లక్షలు ఆర్థిక సాయం అందిస్తామని జగన్ హామీ ఇచ్చారు.



గొల్లలకోడేరులో జగన్‌ను చూసేందుకు పార్టీ జెండాలతో ఇంటి పై చిన్నారులు



ఉండి సెంటర్‌లో సీఎం జగన్ కోసం ఎదురుచూస్తున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు



గరగపర్రు సెంటర్‌లో సీఎం జగన్ కోసం ఎదురుచూస్తున్న మహిళలు, చిన్నారులు



ఉండి సెంటర్‌లో జగన్ మావయ్య చూసేందుకు వచ్చి డ్యాన్స్ వేస్తున్న బాలురు



ఉండి సెంటర్‌లో సీఎం జగన్ బస్సు వద్ద ప్రజలు



గరగపర్రు సెంటర్‌లో సీఎం జగన్ బస్సు వస్తున్న సమయంలో అభివాదం చేస్తున్న ప్రజలు

దారులన్నీ భీమవరం వైపే

భీమవరం అర్బన్: పట్టణంలోని బైపాస్‌రోడ్డులో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం నిర్వహించిన మేమంతా సిద్ధం సభకు ప్రజలతో పాటు వైఎస్సార్ సీపీ శ్రేణులు ఉత్సాహంగా బయలుదేరారు. ఉదయమే ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ బస్సులు పంపడంతో మహిళలు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలతో కిక్కిరిసిపోయాయి. మరికొంతమంది బైక్‌లపై వైఎస్సార్ సీపీ జెండాలతో జై జగన్ అంటూ నినాదాలతో సభకు బయలు దేరారు. దీంతో గొల్లవానితిప్ప, కాళీపట్టణం, తాడేరు రోడ్లు వాహనాలతో రద్దీగా మారాయి. మండలం నుంచి సభకు వెళ్లిన వారిలో ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహరాజు, జెడ్పీటీసీ కాండ్రేగుల నరసింహరావు, మండల అధ్యక్షుడు తిరుమాని ఏడుకొండలు, చినిమిల్లి వెంకట్రాయుడు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు తిరుమాని ధనంజయరాజు, సర్పంచ్‌లు చిల్లే వెంకటేష్, కోళ్ల బాలకృష్ణ, ఆరేటి పెద్దబ్బు, తిరుమాని శ్రీనివాస్, జల్లా కొండయ్య, రామాని శివాజీ వర్మ, నాగిడి నారాయణస్వామి, తిరుమాని శ్రీను, కేతా నాగబాబు, తిరుమాని తులసీరావు, వీరవల్లి శ్రీనివాస్, అల్లూరి రవికుమార్ రాజు తరలివెళ్లారు.



గొల్లవానితిప్పలో మేమంతా సిద్ధం తరలి వెళ్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు



మేమంతా సిద్ధం అంటూ బస్సు యాత్రకు ఆకివీడు నుండి బయలుదేరిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు

ఆకివీడులో..

ఆకివీడు: మేమంతా సిద్ధం సభకు ఆకివీడు మండలం నుండి అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు మోటారుసైకిళ్లపై బయలుదేరి వెళ్లారు. జై జగన్, జైజై వైఎస్సార్ సీపీ అంటూ నినాదాలు చేశారు. జై జగన్, జై పీవీఎల్, జై ఉమా బాల అంటూ నినాదాలు చేశారు. బస్సు యాత్రకు జనం స్వచ్ఛందంగా తరలివెళ్లారు. కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్‌పర్సన్ జామి హైమావతి, ఏఎంసీ చైర్మన్ ఎస్కే రసూల్‌బీబీ, నగర పంచాయతీ వైస్ చైర్మన్లు పుప్పాల పండు, వంగాజ్యోత్స్న, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షులు అంబటి రమేష్, జేసీఎస్ కన్వీనర్ శిరపు శ్రీనివాస్, పల్లి ప్రభాకరరెడ్డి, ఎండీ ఆలీ, ఎండీ మాబూ, ఎండీ జక్కీ, దొడ్డి జగదీష్, మోటుపల్లి కుమారి రాజు, తిరుమానేని మాధవి జగన్, కటికతల జాన్ వెస్లీ, కురెళ్ళ పాలు, జిల్లా పెద్దిరాజు, ఎస్కే ఆరీఫ్, కుంకట్ల దానయ్య, కుంచాడ బాబ్జీ, జోగి నాగరాజు, గంటా సుబ్బారావు, అమీర్, ఊడిగ శ్రీనివాస్ పాల్గొన్నారు.